సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత

తొగుట, ఆగస్టు 20 : మండలంలోని గోవర్ధనగిరిలో మంగళవారం సొసైటీ చైర్మన్ హరికృష్ణరెడ్డి, దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి చొరవతో మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులు తొయేటి ఎల్లం రూ.60 వేలు, రక్షిత రూ.11 వేలు బాధిత కుటుంబీకులకు అందజేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు నంట పరమేశ్వర్‌రెడ్డి, నాయులు కనకయ్య, రాఘువులు, కూమార్, మల్యాల, స్వామి, నరేంద్ర,బైరెడ్డి, కమాలాకర్ తదితరులు పాల్గొన్నారు.

గోవర్ధనగిరిలో బాధిత కుటుంబానికి చెక్కు అందజేస్తున్న సొసైటీ చైర్మన్ హరికృష్ణరెడ్డి

జీపీపీ డిపోకు రూ.25.92 లక్షల ఆదాయం

గజ్వేల్, ఆగస్టు 20: రాఖీ పౌర్ణమి రోజు సోమవారం ఒక్కరోజే గజ్వేల్ ప్రజ్ఞాపూర్ ఆర్టీసీ డిపోకు రూ.25.92లక్షల ఆదాయం వచ్చినట్లు మేనేజర్ పవన్ తెలిపారు. ఈ సందర్భంగా మంగళవారం ఆయన మాట్లాడుతూ సోమవారం 31,226కిలో మీటర్ల మేర బస్సులు వివిధ మార్గల్లో తిరిగాయన్నారు. ప్రతి రోజు కంటే అదనంగా 6వేల కిలోమీటర్ల వరకు బస్సులు తిరిగాయన్నారు.

మెదక్ రీజియన్‌కు ప్రథమ స్థానం

సిద్దిపేట టౌన్,ఆగస్టు 20 : రాఖీ పండుగ ప్రజా రవాణా ఆర్టీసీకి కాసులవర్షం కురుపించింది. సిద్దిపేట,దుబ్బాక రెండు డిపోల ఆదాయంతో మెదక్ రీజియన్ అత్యధిక ఆదాయం గడించి ఏకంగా రాష్ట్రంలోను ప్రథమ స్థానాన్ని కైవసం చేసుకుంది. ఈ సందర్భంగా సిద్దిపేట ఆర్టీసీ డిపో మేనేజర్ సుఖేందర్‌రెడ్డి మంగళవారం మాట్లాడుతూ..రాఖీ పౌర్ణమి సందర్భంగా సిద్దిపేట,దుబ్బాక డిపోల్లో బస్సుల్లో ప్రయాణికులు అత్యధికంగా ప్రయాణించారన్నారు. ఇదే స్ఫూర్తితో ప్రయాణికులకు సేవలు అందించాలని కోరారు.

ధరణి లోపాలను సవరించాలి

రైతు సంఘం నాయకుడు లింగారెడ్డి

గజ్వేల్, ఆగస్టు 20: ప్రభుత్వం ధరణిలోని లోపాలను సవరించి, పెండింగ్‌లో ఉన్నధరణి దరఖాస్తులను వెంటనే పరిశీలించి రైతులకు న్యాయం చేయాలని కోరుతూ మండల పరిధిలోని పలువురు రైతులు మంగళవారం గజ్వేల్‌లోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఆర్డీవో, తహసీల్‌లో వినతిపత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా రైతుసంఘం నాయకుడు చేతిరెడ్డి లింగారెడ్డి మాట్లాడుతూ రైతులు చిన్నపాటి సమస్యలతో ప్రతి రోజు తహసీల్ చుట్టూ తిరుగుతున్నారని వెంటనే ప్రభుత్వం రైతుల సమస్యలను పరిష్కారించాలన్నారు. రైతులు నారాయణరెడ్డి, చెక్కిల్ల శ్రీనివాస్‌గౌడ్, యాదయ్య, నర్సింహులు, నర్సయ్య, రమేశ్, తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేస్తున్న రైతులు

తిప్పారం ఊర చెరువు గండి..

కొండపాక(కుకునూరుపల్లి), ఆగస్టు 20 : కుకునూరుపల్లి మండల పరిధిలోని తిప్పారం గ్రామ ఊర చెరువుకు మంగళవారం గండిపడింది. దీంతో నీరు దిగువకు వృథాగా పోతున్నది. వారం రోజుల క్రితమే చెరువుకు బుంగ పడిందని గ్రామస్తులు ఇరిగేషన్ అధికారులకు సమాచారం ఇవ్వడంతో చెరువు కట్టను పరిశీలించిన అధికారులు ఎలాంటి మరమ్మతులు చేపట్టలేదని గ్రామస్తులు వాపోయారు.

తిప్పారం చెరువుకు గండి పడటంతో వృథాగా పోతున్న నీరు

మోసపూరిత హామీలిచ్చి గద్దెనెక్కిన రేవంత్

కొండాపూర్‌లో రైతుల వివరాలు సేకరిస్తున్న బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు యాదగిరి

మద్దూరు(ధూళిమిట్ట), ఆగస్టు 20 : రుణమాఫీపై మోసపూరిత హామీలిచ్చి గద్దెనెక్కిన సీఎం రేవంత్‌రెడ్డి అధికారంలోకి రాగానే పూర్తి స్థాయిలో రుణామాఫీ చేయకుండా రైతులను నట్టేట ముంచినట్లు బీఆర్ఎస్ ధూళిమిట్ట మండలాధ్యక్షుడు మంద యాదగిరి మండిపడ్డారు. మంగళవారం ధూళిమిట్ట మండలంలోని కొండాపూర్‌లో మంద యాదగిరి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ నాయకులు రుణమాఫీ కానటువంటి రైతుల వివరాలను సేకరించారు. కార్యక్రమంలో బీ ఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు విజయ్, మాజీ సర్పంచ్‌లు బాదావత్ రేఖాశ్రీనివాస్, లకావత్ సుజాత శ్రీనివాస్, జాటోత్ రేణుకాఖల్‌రాం, మాజీ ఉపసర్పంచ్ బావు కనకయ్య, రైతుబంధు సమితి గ్రామ కో-ఆర్డినేటర్ గడిపె వెంకటయ్య, హనుమతండా అధ్యక్షుడు నర్సింహా నాయక్, నాయకులు సుధాకర్, మంద రాజు, సంపత్, యాదగిరి, ధరావత్ సంతు తదితరులు పాల్గొన్నారు.

గంగమ్మ ఆలయంలో చోరీ

నారాయణరావుపేట, ఆగస్టు 20 : గంగమ్మ గుడి తాళం పగులగొట్టి అమ్మవారి నగలు గుర్తు తెలియని దుండగులు చోరీ చేసిన సంఘటన మండల పరిధిలోని గుర్రాలగొంది గ్రామంలో సోమవారం రాత్రి చోటు చేసుకుంది. చిన్నకోడూరు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గుర్రాలగొంది గ్రామంలోని గంగమ్మ ఆలయం తాళాలు పగలగొట్టి నగలు ఎత్తుకెళ్లడంతో గమనించిన గ్రామస్తులు మంగళవారం ఉదయం పోలీసులకు సమాచారం అందించారు. ఆలయాన్ని పరిశీలించిన పోలీసులు గంగమ్మ ఆలయంలో 1.14 కిలో వెండి కిరీటం, బంగారు ముక్కుపుడుక, వెండి కాళ్లు ఎత్తుకెళ్లినట్లు గుర్తించారు. ఈ మేరకు కేసు నమోదు చేసినట్లు ఏఎస్సై మురళీగౌడ్ తెలిపారు.

APGVB ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్
ప్రధాన కార్యాలయం: వరంగల్ ప్రాంతీయ కార్యాలయం: సిద్దిపేట
శాఖ: హౌసింగ్ బోర్డ్ కాలనీ-8189, సిద్దిపేట

డిమాండ్ నోటీసు

సెక్యూరిటైజేషన్ అండ్ రీ కన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (ఇకమీదట చట్టంగా పిలువబడును)లోని సెక్షన్ 13(2) క్రింద నోటీస్

దిగువ తెలిపిన రుణగ్రహీత/లు బ్యాంక్ నుండి వారు పొందిన రుణ సదుపాయం యొక్క ప్రిన్సిపల్ మరియు వడ్డీ తిరిగి చెల్లించుటలో విఫలమైనారని మరియు రుణములు నిరర్థక ఆస్తులుగా (NPA) వర్గీకరించబడినవని ఇందుమూలముగా తెలియజేయడమైనది. చివరిగా వారిచే తెలుపబడిన చిరునామాలకు సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002లోని, సెక్షన్ 13(2) క్రింద నోటీసులు వారికి జారీ చేయబడినవి కానీ, అవి వారికి అందజేయబడకుండానే తిరిగి వచ్చినవి మరియు నోటీస్ రసీదు స్వీకరించుటకు నిరాకరించారు. అందువలన, వారికి ఈ బహిరంగ ప్రకటన ద్వారా ఇందుమూలముగా తెలియజేయబడునన్నది.

రుణగ్రహీతల పేరు: 1) శ్రీ భీమగోని గంగాధర్ తండ్రి భీమగోని యాదా గౌడ్, సెల్ నెం. 9553336330. 2) శ్రీమతి భీమగోని ఎల్లవ్వ భర్త భీమగోని గంగాధర్, సెల్ నెం.8174606030.
ఇరువురి నివాసం: ఇం.నెం.8-161, కల్లకుంట కాలనీ, సిద్దిపేట-502103.
హౌసింగ్ లోన్ A/c No: 73156571848
డిమాండ్ నోటీస్ తేది: 08.08.2024 **NPA తేది: 29.06.2024**
బకాయి మొత్తం: 08.08.2024 **నాటికి రూ.**23,54,188/- **(ఇరవై మూడు లక్షల యాభై నాలుగు వేల ఒక వంద ఎనభై ఎనిమిది రూపాయలు మాత్రమే)** +వడ్డీ మరియు ఇతర అనుషంగిక ఖర్చులు వర్తించినచోట.

ఆస్తి షెడ్యూల్

షెడ్యూల్B: తనఖా పెట్టబడిన డాక్యుమెంట్లు/ డీడ్స్‌కు రిఫరెన్స్ గల డాక్యుమెంట్స్‌లో తెలిపిన విధంగా బ్యాంకుకు తనఖా పెట్టబడిన స్థిరాస్తుల వివరాలు
KCR నగర్, ఓల్డ్ జిపి ప్రశాంత్ నగర్, సిద్దిపేట టౌన్, సిద్దిపేట జిల్లా వద్ద గల, 189.00 చ.గజాలు విస్తీర్ణం, సర్వే నెం.1301లోని స్థిరాస్తి యావత్తు, సరిహద్దులు: **తూర్పు:** ఎమ్.కళావతి ఇల్లు, **పడమర:** ఇతరుల ఖాళీ ప్రదేశం, **ఉత్తరం:** రోడ్, **దక్షిణం:** రోడ్.

పైన తెలిపిన రుణగ్రహీత **APGVB హౌసింగ్ బోర్డ్ కాలనీ బ్రాంచి- 8189, సిద్దిపేట** నుండి రుణం/ రుణ సదుపాయాలను పొందారు. సదరు రుణ సదుపాయం పైన తెలిపిన రుణగ్రహీత పేరుకు ఎదురుగా తెలిపిన ఆస్తి మరియు అసెట్ తనఖా ద్వారా సెక్యూర్ చేయబడినది. రుణగ్రహీత శాంక్షన్ యొక్క నియమ నిబంధనలను పాటించుటలో విఫలమైనందున RBI మార్గదర్శకాల ప్రకారం పైన తెలిపిన తేదీన సదరు ఖాతా క్రమరహితముగా అయినది మరియు NPA గా వర్గీకరించబడినది. సదరు బ్యాంకు వారి ద్వారా తనఖా పెట్టబడిన సదరు సెక్యూరిటీలను ఎన్‌ఫోర్స్ చేయాలని ఉద్దేశిస్తోంది మరియు అక్నాలెడ్జ్‌మెంట్ మ్యూతో రిజిస్టర్డ్ పోస్ట్ ద్వారా జారీ చేసిన డిమాండ్ నోటీస్ రుణగ్రహీత యొక్క తగిన సంతకం లేకుండా/ తిరిగి వచ్చినది. కోరినప్పుడు వారు స్వీకరించుటలో విఫలమైనారు. అందువల్ల ఈ ప్రచురణ జారీ చేయడమైనది. రుణగ్రహీత ఈ ప్రకటన ప్రచురణ తేదీనుండి 60 రోజులలోగా పైన తెలిపిన బకాయి మొత్తం మరియు దానిపై కాంట్రాక్ట్ రేటున వడ్డీ, వ్యయాలు, చార్జీలతో చెల్లించాల్సిందిగా కోరడమైనది, లేనిచో దిగువ సంతకందారు బ్యాంక్ బకాయిలను రాబట్టుకొనుటకు సదరు చట్టం క్రింద చర్యలు చేపట్టుట తప్పనిసరి అవుతుంది.

తేది: 20-08-2024, ప్రదేశం: సిద్దిపేట సం/- అధీకృత అధికారి, APGVB, సిద్దిపేట

అప్రమత్తంగా ఉండాలి

- రాబోయే ఐదు రోజులు భారీ వర్ష సూచన
- వీసీలో రాష్ట్ర రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి

వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న కలెక్టర్ మనుచౌదరి

సిద్దిపేట కలెక్టరేట్, ఆగస్టు20 : రాబోయే ఐదు రోజులు రాష్ట్ర మొత్తం భారీ వర్ష సూచన నేపథ్యంలో జిల్లా యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. మంగళవారం భారీ వర్షాలు, ధరణి సమస్యలు, కొత్త రెవెన్యూ చట్టం, ఎల్ఆర్ఎస్ గురించి హైదరాబాద్ నుంచి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శాంతికుమార్‌తో కలిసి ఖమ్మం జిల్లా కలెక్టరేట్ నుంచి రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి శ్రీనివాస్‌రెడ్డి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. వీడియో సమావేశంలో మంత్రి మాట్లాడుతూ వర్షాకాలం నేపథ్యంలో వాతావరణ శాఖ రాబోయే ఐదు రోజులు భారీ వర్షాలు కురుస్తాయని ఇచ్చిన నివేదిక ఆధారంగా జిల్లా అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని, ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలుగకుండా చూడాలని సూచించారు. వీడియో సమావేశంలో కలెక్టర్ మనుచౌదరి, అదనపు కలెక్టర్, శ్రీనివాస్‌రెడ్డి, గరిమా అగర్వాల్, డీపీవో దేవకిదేవి పాల్గొన్నారు.

స్వర్గీయ రాజీవ్ సేవలు చిరస్మరణీయం

రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

మాట్లాడుతున్న మంత్రి పొన్నం ప్రభాకర్

హుస్నాబాద్, ఆగస్టు 20: రాష్ట్ర ఏకకాలంలో రుణమాఫీ చేసిన ఘనత కేవలం కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. మంగళవారం భారత మాజీ ప్రధానమంత్రి స్వర్గీయ రాజీవ్‌గాంధీ జయంతి సందర్భంగా హుస్నాబాద్‌లోని కాంగ్రెస్ కార్యాలయంలో రాజీవ్‌గాంధీ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ రుణమాఫీ కాని రైతులు మళ్లీ దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. దేశానికి స్వర్గీయ రాజీవ్‌గాంధీ చేసిన సేవలు చిరస్మరణీయమని, ఆయన స్ఫూర్తితో రాష్ట్రంలో నిరుపేదల అభ్యున్నతికి ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. కార్యక్రమంలో సింగిల్‌విండో చైర్మన్ బొలిశెట్టి శివయ్య, నాయకులు జంగపల్లి అయిలయ్య, కేడం లింగమూర్తి, భూక్య సరోజన, వల్లపు రాజు, పున్న సది, యాదవ రెడ్డి, ముత్యాల సంజీవరెడ్డి, చిత్తారి పద్మ, తిరుపతినాయక్, గట్టు రాములు, స్వర్ణలత, రజిత తదితరులు పాల్గొన్నారు.

హైదరాబాద్‌లో 'మల్లన్న' తలనీలాలకు వేలం

చేర్యాల, ఆగస్టు 20: కొమురవెల్లి మల్లన్న ఆలయం ఆధ్వర్యంలో మంగళవారం హైదరాబాద్ దేవాదాయ శాఖ కమిషనర్ కార్యాలయంలో తలనీలాల సేకరణకు వేలం పాటలు నిర్వహించారు. భక్తులు మొక్కుబడిగా సమర్పించిన తలనీలాలు ప్రోగుచేసుకునేందుకు ప్రతీ ఏటా స్టీల్ టెండర్ బహిరంగ వేలం పాటలు చేపడుతారు. గతేడాది తల నీలాల వేలం పాట ద్వారా రూ. 86 లక్షల ఆదాయం ఆలయానికి సమకూరింది. ఈ ఏడాది కూడా నాలుగు సార్లు వేలం పాటలు నిర్వహించినా సరైన పాట రాకపోవడంతో వాయిదా పడ్డాయి. దీంతో పలు ఆరోపణలు వెల్లువెత్తాయి. ఈ నేపథ్యంలో ఈవో బాలాజీ హైదరాబాద్‌లోని కమిషనర్ కార్యాలయంలో ఐదోసారి వేలం పాటల నిర్వహణకు చర్యలు తీసుకున్నారు. గతేడాది టెండర్ దక్కించుకున్న రుద్ర ఎంటర్‌ప్రైజెస్‌కు చెందిన సంబంధికులు రూ. 61.20ల క్షలకు హెచ్చుపాట పాడారు. అయితే గతేడాది కంటే తక్కువగా పాటరావడంతో దేవాదాయ శాఖ కమిషనర్ అనుమతి కోసం ఈవో బాలాజీ ప్రతిపానదలు పంపించారు. కమిషనర్ ఆదేశాల ప్రకారం తుదపరి చర్యలు తీసుకుంటామని, కమిషనర్ ఆమోదం తెలిపితే రుద్ర ఎంటర్‌ప్రైజెస్‌కు ఖరారు అవుతుందని, నిరాకరిస్తే రీ-టెండర్ చేపట్టనున్నట్లు ఈవో తెలిపారు. అలాగే కూరగాయల సరఫరాకు సంబంధించి రూ. 524చొప్పున ఐనాపూర్‌కు చెందిన గోపాల్ హెచ్చు పాట పాడి టెండర్ దక్కించుకున్నట్లు ఈవో తెలిపారు.

వల్లంపట్ల పాఠశాలలో 'మధ్యాహ్న భోజనం' బంద్

మద్దూరు(ధూళిమిట్ట), ఆగస్టు 20 : మద్దూరు మండలంలోని వల్లంపట్ల ప్రాథమికోన్నత పాఠశాలలో మంగళవారం మధ్యాహ్న భోజనం నిలిచిపోయింది. దీంతో విద్యార్థులు మధ్యాహ్నం ఇండ్లలోకి వెళ్లి భోజనం చేసి పాఠశాలకు తిరిగి వచ్చారు. ప్రస్తుతం పాఠశాలలో సుమారు 48 మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారు. గత కొన్నాళ్లుగా మధ్యాహ్న భోజనం వండుతున్న కవిత అనే నిర్వాహకురాలు తనకు గిట్టుబాటు కావడం లేదనే కారణంతో మధ్యాహ్న భోజనం వంటలను నిలిపివేసింది. ఆమె స్థానంలో పాఠశాల స్కావెంజర్‌గా పనిచేస్తున్న అనిత ఈ నెల 12వ తేదీ నుంచి పాఠశాలలో వంటలు వండుతుంది. అయితే స్కావెంజర్ అనితకు వంట వండేందుకు, పాఠశాలను శుభ్రం చేసేందుకు అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ నిరాకరించడంతో విద్యార్థులకు మంగళవారం మధ్యాహ్న భోజనం నిలిచిపోయింది. అమ్మ ఆదర్శ పాఠశాలలోని మహిళా సంఘాల మధ్య ఆదిపత్య పోరు కారణంగానే విద్యార్థులు మధ్యాహ్న భోజనానికి దూరమయ్యారని గ్రామస్తులు ఆగ్రహాన్ని వ్యక్తం చేస్తున్నారు. విద్యార్థులకు మధ్యాహ్న భోజనం నిలిచిపోయినప్పటికీ అధికారులు తమకేం పట్టదన్నట్లుగా వ్యవహరించడం శోచనీయం.

మార్కెట్ కమిటీ చైర్మన్‌గా పులి కృష్ణ

ధ్రువపత్రాన్ని అందిస్తున్న మంత్రి పొన్నం ప్రభాకర్

బెజ్జంకి, ఆగస్టు 20: మండలంలోని గాగిల్లాపూర్ గ్రామానికి చెందిన పులి కృష్ణ బెజ్జంకి మార్కెట్ కమిటీ చైర్మన్‌గా నియామకం కాగా నూతన కమిటీ ధ్రువీకరణ పత్రాన్ని మంత్రి పొన్నం ప్రభాకర్ అందజేశారు. కమిటీ వైస్ చైర్మన్‌గా చిలువేరు శ్రీనివాస్‌రెడ్డి, డైరెక్టర్లుగా పులి సంతోశ్, బోనాల మల్లేశం, బండిపెల్లి రాజు, మచ్చ కుమార్, పుల్ల పోశయ్య, మాతంగి అనిల్, న్యాలపట్ల కనుకయ్య, వొడ్నాల నర్సయ్య, నల్ల చంద్రారెడ్డి, చాడ మౌనిక, గుండా వెంకట్‌రెడ్డి, బోయిని పల్లి కృష్ణారావు, ప్రాథమిక సహకారసంఘ చైర్మన్, జిల్లా మార్కెటింగ్ అధికారి, వ్యవసాయ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్, గ్రామప్రత్యేకాధికారిణి నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. అనంతరం నూతన మార్కెట్ కమిటీని మంత్రి, ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, నాయకులు అభినందించారు.

కాంగ్రెస్ సంబురాల్లో అపశృతి

చేర్యాల, ఆగస్టు 20 : రైతు రుణమాఫీపై హర్షం వ్యక్తం చేస్తూ మంగళవారం చేర్యాల పట్టణంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన సంబురాల్లో అపశృతి చోటు చేసుకుంది. ఎడ్లబండ్లతో చేపట్టిన ర్యాలీలో గాంధీ చౌక్ వద్ద కాడెద్దులు బెదిరిపోయి కాలుదువ్వడంతో చేర్యాల పట్టణానికి చెందిన కంది సోమయ్య, ధూళిమిట్ట మండలంలోని హనుమతండాకు చెందిన నాగావత్ పీటీ గాయపడ్డారు. దీంతో వారిని నాయకులు హుటాహుటిన సమీపంలోని ఓ ప్రైవేటు దవఖానకు తరలించి, చికిత్స చేయించారు.

భూసేకరణకు ఒప్పుకోం..

సిద్దిపేట అర్బన్, ఆగస్టు 20 : రైల్వే బిజ్జి నిర్మాణానికి భూసేకరణకు తాము ఒప్పుకునే ప్రసక్తే లేదని మిట్టపల్లి గ్రామస్తులు అధికారులకు తెలిపారు. మంగళవారం మండల పరిధిలోని మిట్టపలి గ్రామపంచాయితీ వద్ద భూసేకరణ కోసం అధికారులు గ్రామసభ నిర్వహించారు. భూసేకరణ విషయమై గతంలోనే ఒక లిస్టును తయారు చేసి బాధితులకు ఇచ్చామని, దీనిపై ఏమైనా సవరణలు ఉంటే చేసుకోవాలని గ్రామస్తులకు తెలుపగా, సవరణల విషయం కాదని తాము భూసేకరణకే ఒప్పుకోమన్నారు. నిబంధనలకు విరుద్ధంగా ఇష్టానుసారంగా బ్రిడ్జిని నిర్మిస్తున్నారని ఆరోపించారు. దీంతో అధికారులు వెళ్లిపోయినట్లు గ్రామస్తులు తెలిపారు.

గ్రామసభలో అధికారులతో మాట్లాడుతున్న మిట్టపల్లి భూ బాధితులు

కఠినంగా శిక్షించాలి

గజ్వేల్, ఆగస్టు 20: కోల్‌కతాలో జూనియర్ వైద్యురాలిపై సభ్యసమాజం తలదించుకునేలా లైంగికదాడికి పాల్పడిన నిందితులను కఠినంగా శిక్షించాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు ఎల్లయ్య, జిల్లా ఉపాధ్యక్షుడు స్వామిలు తెలిపారు. ఈ సందర్భంగా మంగళవారం వారు మాట్లాడుతూ ఈ సంఘటనపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తి స్థాయిలో నిష్పక్షపాతంగా న్యాయ విచారణ చేపట్టి నిందితులను శిక్షించాలన్నారు. రాజకీయ ప్రయోజనాల కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నాయన్నారు.

చైర్‌పర్సన్‌ను కలిసిన కమిషనర్

సిద్దిపేట మున్సిపల్ చైర్‌పర్సన్ మంజులరాజనర్సును మంగళవారం మున్సిపల్ కమిషనర్ ప్రేరణ మర్యాదపూర్వకంగా కలిసి మొక్కను అందజేశారు.

-సిద్దిపేట, ఆగస్టు 20

డిగ్రీ కళాశాలలో 'వృక్షాబంధన్'

వృక్షబంధన్‌లో అధ్యాపకులు

సిద్దిపేట టౌన్, ఆగస్టు 20 : సిద్దిపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల వృక్షశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో మంగళవారం వృక్షరక్షాబంధన్ నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ అయోధ్యరెడ్డి మాట్లడుతూ మహాత్మాగాంధీ నేషనల్ కౌన్సిల్ ఆఫ్ రూరల్ ఎడ్యుకేషన్ ప్రప్రథమంగా కలకత్తా లోరైట్ కళాశాలలో ప్రారంభించారు. దీనిని మన తెలంగాణాలోని అన్ని కళాశాలలో ఆదర్శంగా తీసుకొని వృక్షాలను రక్షించాలని పిలుపునిచ్చారు. అధ్యాపకులు శ్రీనివాస్, మదన్ మోహన్,అనురాధ, రాణి, ప్రవంతి, మిరాజ్ ఫాతిమా, శైలజ విద్యార్థులు పాల్గొన్నారు.

మంచినీటి సరఫరాకు చర్యలు

మర్కాముల గ్రామ పంచాయతీలో రికార్డులను పరిశీలిస్తున్న డీఈఈఈ కృష్ణ

మద్దూరు(ధూళిమిట్ట), ఆగస్టు 20 : మిషన్ భగీరథ ద్వారా ప్రజలకు రక్షిత మంచినీటిని సరఫరా చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు మిషన్ భగీరథ ఇంట్రా డీఈఈఈ కృష్ణ అన్నారు. మంగళవారం మద్దూరు మండలంలోని మర్కాముల, సలాఖపూర్, ధర్మారం గ్రామాలను ఏఈఈఈ లక్ష్మీతో కలిసి డీఈఈఈ సందర్శించారు. ఆయా గ్రామాల్లో ఓవర్‌హెడ్ ట్యాంక్‌లను పరిశీలించారు. గ్రామ పంచాయతీలలో 7 రకాల రిజిస్టర్లను డీఈఈఈ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంచినీటిని సరఫరా చేసే ఓవర్‌హెడ్, మినీ ట్యాంక్‌లను ఎప్పటికప్పుడు శుభ్రపర్చాలన్నారు. పైపులైన్‌లకు లీకేజీలు ఏర్పడితే వెంటనే సమాచారం అందించాలని సూచించారు. ఆయన వెంట పంచాయతీ కార్యదర్శులు వెంకటేశ్వర్లు, రేణుక, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

చేపల వేటకు వెళ్లి నీటిలో మునిగి మృతి

రాయపోల్ ఆగస్టు 20 : చేపల వేటకు వెళ్లి ప్రమాదవశాత్తు నీటిలో మునిగి ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన రాయపోల్ మండలం వీరానగర్‌లో చోటు చేసుకుంది. మృతుడి కుటుంబ సభ్యులు రాయపోల్ ఎస్సై రఘుపతి కథనం ప్రకారం.. వీరానగర్‌కు చెందిన నిమ్మరాజు స్వామి (40) మంగళవారం ఉదయం స్థానిక చెరువులో చేపలు పట్టడానికి వెళ్లాడు. చేపలు పడుతున్న క్రమంలో ఆయన కాళ్లకు వల చుట్టుకుంది. దీంతో నీటిలో మునిగిపోతూ కేకలు వేశారు. ఈ కేకలు విన్న చుట్టుపక్కల వారు అక్కడికి వచ్చి రక్షించేందుకు చెరువులోకి వెళ్లే సరికే నీటిలో మునిగి పోయాడు. అనంతరం చెరువులో గాలించగా, స్వామి మృతదేహం లభించింది. ఈ మేరకు మృతుడి భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చుసుకొని దర్యాప్తు చేస్తునట్లు ఎస్సై తెలిపారు.

మాజీ ఎమ్మెల్యే పరామర్శ

మోహన్‌రెడ్డి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న సతీశ్ కుమార్

కోహెడ, ఆగస్టు 20: కోహెడ మండలం గుండారెడ్డిపల్లిలో మాజీ సర్పంచ్ అశోక్‌రెడ్డి తండ్రి మోహన్‌రెడ్డి, గ్రామానికి చెందిన కుంబం మల్లయ్య, కడ్తాల మల్లవ్వ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా, మంగళవారం మాజీ సర్పంచ్ అశోక్‌రెడ్డిని మృతుల కుటుంబ సభ్యులను మాజీ ఎమ్మెల్యే పొడితెల సతీశ్ కుమార్ పరామర్శించారు. ఆయన వెంట మాజీ సర్పంచ్ సుతారి కనుకయ్య, మాజీ జడ్పీటీసీ పొన్నాల లక్ష్మణ్, మాజీ మండలాధ్యక్షుడు ఆవుల మహేందర్, మాజీ కో-ఆప్షన్ సభ్యుడు అబ్దుల్ రహీం, మండలాధ్యక్షుడు పెరుగు నరేందర్‌రెడ్డి ఉన్నారు.

విద్యుత్ సర్కిల్ ఎదుట కార్మికుల నిరసన

సిద్దిపేట టౌన్,ఆగస్టు 20 : ఎలక్ట్రిసిటీ ఎంప్లాయీస్, సీఐటీయూ యూనియన్ల ఆధ్వర్యంలో తెలంగాణ విద్యుత్ సంస్థల్లో పని చేస్తున్న ఆర్టిజన్ కార్మికుల ప్రమోషన్, కన్వర్షన్ సాధనకు మంగళవారం లంచ్ అవర్‌లో సిద్దిపేట విద్యుత్ సర్కిల్ కార్యాలయం ఎదుట నిరసన చేపట్టారు.ఈ సందర్భంగా తెలంగాణ యూఈఈయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కాటం మధు ఆర్గనైజింగ్ సెక్రటరీ గుంటిపల్లి సుధాకర్ జిల్లా అధ్యక్షుడు అశోక్ మాట్లాడుతూ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా నిరసన కార్యక్రమాన్ని నిర్వహించామన్నారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరారు. కరుణాకర్, యాదగిరిగౌడ్, భాస్కర్, కనకరాజు, సుధాకర్, భూపతిరాజు పాల్గొన్నారు.

విద్యుత్‌శాఖ ఎక్స్‌గ్రేషియా చెక్కు అందజేత

హుస్నాబాద్, ఆగస్టు 20: హుస్నాబాద్ పట్టణంలోని డిపో కాలనీకి చెందిన సయ్యద్ సాధిక్ బాలుడు విద్యుత్ షాక్‌తో మృతి చెందగా, ఆయన కుటుంబానికి విద్యుత్ శాఖ నుంచి వచ్చిన ఎక్స్‌గ్రేషియా చెక్కును మంగళవారం హుస్నాబాద్‌లోని క్యాంపు కార్యాలయంలో మంత్రి పొన్నం ప్రభాకర్ అందజేశారు. ఈ ఘటనపై విచారణ జరిపిన విద్యుత్ శాఖ అధికారులు రూ.5లక్షల ఎక్స్‌గ్రేషియా చెక్కును బాధిత కుటుంబానికి అందించారు. మంత్రితో పాటు విద్యుత్ శాఖ డీఈఈ దుర్గా శ్రీనివాస్, ఏఈ శశిధర్‌రెడ్డి, స్థానిక ప్రజాప్రతినిధులు, విద్యుత్ శాఖ అధికారులు ఉన్నారు.

అనారోగ్యంతో కేజీబీవీ ఉపాధ్యాయురాలు మృతి

గీతాదేవి (ఫైల్)

మర్కూక్, ఆగస్టు 20: మర్కూక్‌లోని కేజీబీవీ పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న గణిత శాస్త్ర ఉపాధ్యాయ